

## నూతన చైర్మన్‌గా ఎన్నికైన స్వప్నకు సత్కారం

**ప్రజాపక్షం/మక్తల్‌:** మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన చైర్మన్‌గా ఎన్నికైన స్వప్నను శాలువాతో సత్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటీ శ్రీహరి ఈ సందర్భంగా వారు పాఠశాలను తనిఖీ చేశారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకుల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** బంజారా ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా బంజారా సోదరులు ఘనంగా ఆయన వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోనూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వేడుకను జయప్రదం చేశారు. ఫిబ్రవరి 15 న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో జన్మించినట్లు చిన్నప్పటినుంచి సేవ భావం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.




## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవానీ

**ప్రజాపక్షం/బిజినేపల్లి:** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవాని కోరారు. మండలంలోనే పాలెంలోని ప్రభుత్వ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చేపకుండా వారిని చేరదీయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా వారిని విద్యార్థులు చైతన్యపర్చాలని తెలిపారు. వివాహేతర సంబంధాలకు దూరంగా ఉండాలని, ఒకే సిరంజిని ఎక్కువ మంది ఉపయోగించకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక అవగాహన కల్గిఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు నాగరాజు, సుష్మ, శివ, రాధాకుమారి, స్వప్న, మనోజ్, ప్రవలిక, రమ్య తదితరులు ఉన్నారు.

## 17న మహిళా జాబ్‌మేళా

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** ఐక్యతఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే మహిళా జాబ్‌మేళాకు అధికసంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అనిల్ బాలరాజులు పిలుపునిచ్చారు. ఐక్యతఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో మహిళాజాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్‌సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18నుంచి 30ఏళ్ల మధ్యగల వయసుతోపాటు చదువుకున్నటువంటి యువతులు మహిళలు పదోతరగతి (పాస్/ఫెయిల్), ఇంటర్మీడియట్ , డిగ్రీ, డిప్లోమా, ఐటిఐ, నర్సింగ్ ఏ కోర్సు చదువుకున్న వాళ్లైనా ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగం సాధించాలన్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీకి సంబంధించినటువంటి ప్రతినిధులు ఈజాబ్‌మేళాలో పాల్గొంటారని తెలిపారు. కావున మహిళలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగం సాధించాలని కోరారు.

## 18న బిసి సమగ్ర కులగణన నివేదికపై రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి :** బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ మహబూబ్ నగర్ నందు బీసీ కులసంఘ నాయకులు, మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘం నాయకులతో బీసీ సమగ్ర కులగణన నివేదిక పై రౌండ్ టేండ్ సమావేశం నిర్వహిస్తున్న టు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు హాజరవుతున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు యం.శ్రీనివాస్ సాగర్ ఒక



ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రధాన హామీ అయినా సమగ్ర కుల గణనను అసమగ్రంగా చేసి బీసీల జనాభాను తక్కువ చేసి చూయించి అగ్రవర్ణాల జనాభాను ఎక్కువ చూయించిన విషయం పై ముస్లింలను బీసీ ముస్లింలుగా చూయించిన విషయాల పై రౌండ్ టేండ్ సమావేశంలో చర్చించుకుంటామన్నారు. బీసీల జనాభాను 19 లక్షలు తక్కువ చేయించి చూపించిన దానిపై, చాలా ఇండ్లలో సర్వే నిర్వహించని వైనంపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ఎం. శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మి కాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ జి. సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ సభ్యులు విశ్వనాథ్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని నిరసన

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** తమిళనాడు రాష్ట్రం, శివగంగ జిల్లా, మేలపిడపూర్ గ్రామానికి చెందిన దళిత యువకుడు అయ్యస్వామిపై దాడి చేసిన యువకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల పరిధిలోని గోవర్ధనగిరిలో అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం , రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్‌పాషా మాట్లాడుతూ అగ్రకుల దురహంకారంతో పేద దళిత యువకుడిపై దాడి చేసి చేతు లు నరికిన అగ్రకుల యువకులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి జీవిత శిక్ష విధించాలని ఇలాంటి కుల దురహంకార సంఘటనలు పునరావృతం కాకుండా పాలకులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయకార్మిక సంఘం గ్రామ కార్యదర్శి శంకర్, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు ఖాజాహుస్సెన్, నర్సింహ, చిన్నయ్య, కృష్ణయ్య, తదితరులు యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కానివ్వొద్దు

**ప్రజాపక్షం / పాన్‌గల్ :** పాన్‌గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో కోటి రూపాయల విలువ చేసే క్రీడా ప్రాంగణం స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేస్తూ పాన్‌గల్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఎర్రజెండాలు, కందువాలు డప్పుల వాయిద్యాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఫయాజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరాం, గోపాలకృష్ణ, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు మాట్లాడారు.

40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు భూమిని సేకరించి పట్టాలు ఇచ్చి 8 గుంట భూమిని ప్రజల అవసరాల కోసం ఖాళీగా పెట్టిందన్నారు. మూడేళ్ల క్రితం ఆ స్థలంలో ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ప్రాంగణం



చుట్టూ చెట్లను నాటారన్నారు. కోటీ రూపాయల విలువైన భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన వ్యక్తులు క్రీడా ప్రాంగణం నేమ్ బోర్డును కూల్చివేసి చెట్లను నరికేసిన ఇంత వరకు వారిపై చర్యలు లేవన్నారు.

సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రాళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, మండల కురుమయ్య, కమ్మావుల పెంటయ్య, లక్ష్మి నారాయణ, కురువ హన్మంతు, సహదేవుడు, వెంగలాయిపల్లి బాలస్వామి, పరంధాములు, వేమన్న, శివకాకం, వెంకటమ్మ, కాకం శంకరమ్మ, అంజనమ్మ, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి:** ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు, మీరంతా ఒకే కులం, అది ఉద్యోగుల కులం అయ్యి ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఐడిఓసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు స్వేచ్ఛగా మాట్లాడుకోడవానికి కూడా వీలు లేకుండా ఉండేదని, నాడు ఉద్యోగుల కోసం, వారి డిమాండకల కోసం పోరాటం చేసే నాయకుల పైన కేసులు నమోదు చేశారని, మీ కృషి లేకుంటే, మీరు సకల జనుల సమ్మెలో భాగస్వామ్యం కాకుంటే, మీ శ్రమ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదేనా అని ఆయన ప్రశ్నిం చారు. కాని తెలంగాణ రాష్ట్రం కేవలం ఒక వ్యక్తి పోరాటం, ఒక కుటుంబం చేసిన పోరాటాల చేతనే వచ్చిందని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఒక వ్యక్తి కోసమో, ఒక కుటుంబం కోసమో పనిచేయడం అది స్వేచ్ఛ కాదన్నారు. అలాగే మీ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నాడు పాలకులకు




పాదాక్రాంతం చేసిన రోజులను చూశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు అంటే బానిసలుగా మేము భావించడం లేదని, తెలంగాణ పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములుగా చూస్తున్నామన్నారు. మీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పైన ఆర్థిక భారం పడుతున్నా, ఆర్థిక పరిస్థితి అంతా బాగా లేకపోయినా, ఉద్యోగులను అర్థం చేసుకుంటున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నెలా మొదటి తేదీన మీ జీతాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. మీ సమస్యలను ప్రభుత్వం త్వరలో తప్పకుండా పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. విజయ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదరి సిరాజ్ ఖాద్రీ, టిజిఓ నాయకులు కె. వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**బంజారా బిడ్డలకు అండగా ఉంటా**

సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బంజారా బిడ్డకు విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె. శేఖర్ నాయక్, ఆర్. శేఖర్ నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా మెరుగుకోసం నిధులు మంజూరు : ఎడి నవీన్ బాబు

**ప్రజాపక్షం/ ఉండవల్లి :** వేసవిలో విద్యుత్ సౌకర్యార్థం మెరుగుకోసం జోగులాంబ గద్వాల జిల్లాకు 50కోట్లు నిధులు మంజూరైనట్లు అల్లంపూర్ విద్యుత్ శాఖ ఎడి నవీన్ బాబు తెలిపారు. శనివారం అయినా ప్రజాపక్షం తో మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్తు లైన్లో మరమ్మతులు అర్తీలు సరిచేయడం పోల్స్ తీగలు పరిష్కరించేందుకు ప్రభుత్వం విధులు మంజూరు చేయనట్లు తెలిపారు. మదగల్లు నుంచి శాతర్లకు 9 కిలోమీటర్ల పరిధిలో పనుల కోసం మూడున్నర కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. అల్లంపూరు నియోజవర్గంలోనూ 12:30 కోట్లు నిధులు ఖర్చు చేయనట్లు తెలిపారు. వీలైనంత త్వరలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అల్లంపూర్ సబ్ సెంటర్లు మంజూరుకి ప్రతిపాదనలు . అల్లంపూర్ నియోజకవర్గం లోను విద్యుత్ సమస్యను అధిగమించేందుకు మూడు సబ్ సెంటర్లకు ప్రతిపాదన పంపినట్లు విద్యుత్ శాఖ ఏడి నవీన్ బాబు తెలిపారు. లింగన్నవాయి పుల్లూరు బుక్కాపు రం గ్రామాల్లోని ప్రభుత్వ స్థలయు లేదా రైతులు స్థానికులు కొనుగోలు చేసిన స్థలాల్లో సబ్ సెంటర్లు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు ఆయన తెలిపారు.

## విద్యావ్యవస్థ పటిష్టతకు ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** విద్యార్థులకు దుస్తులు, విద్యా ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని



శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస్యం ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు

### మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని క్లాక్ టవర్ లో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిం



చారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు. గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కెసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని అన్నారు. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రీడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు.

గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్లు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, కిషన్ పవర్, తదితరులు పాల్గొన్నారు

**బిజినేపల్లిలో :** బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపి వారికి బాట చూపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజు అని నాగర్ కర్నూల్ మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. గంగనమోని కిరణ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, ముందుకు తీసుకెళ్లాలని కోరారు. గిరిజనుల తమ సాంప్రదయ పద్ధతిలో కిరణ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి పెద్ద తాండ మాజీసర్పంచ్ మంగ్లీ, మాజీ ఎంపీటీసీలు లక్ష్మి గోపి నాయక్, హోలియా నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ దీప్లా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్యా నాయక్, రాంచందర్ నాయక్, రాము నాయక్, రెడ్యానాయక్, బద్యనాయక, పాండు నాయక్, మన్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తిలో :** గిరిజన ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టిసెల్స్ రామునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ మాజీచైర్మన్ ఎడ్మసత్యం పాల్గొని మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా గిరిజనులు భావిస్తారని, మనిషికి సహాయంచేసి ప్రతిఫలం ఆశించొద్దని సేవాలాల్ మహారాజ్ అన్నారు. అనంతరం సేవాలాల్ మహారాజ్‌ఫొటోకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాటన్‌మిల్ నాయకులు సూర్యప్రకాష్, మాజీచైర్మన్ శ్రీశైలం, మాజీవైస్‌చైర్మన్ షాహెద్, పిఏసిఎస్ డైరెక్టర్ రామునాయక్, నాయకులు, గిరిజన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**వనపర్తిలో :** సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాగవరం గ్రామ శివారులోని సేవలాల్ భవన్ లలో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహరాజ్, మేరం యాడి దేవతకు మహబోగ్ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం



ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్ , బిక్ష్యానాయక్‌తో కలిసి సాంప్రదాయ బద్ధంగా హోంలో నెయ్యి కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్ , గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రునాయక్ , గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమందడిలో ……**

మండలం పరిధిలోని చికర్ చెట్టు గ్రామంలో ఘనంగా బంజారా నాయకులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా నాయకులను ప్రత్యేక హోదా కింద గుర్తించి బంజారాలను ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, రాధాకృష్ణ, హన్మంతు, బద్రునాయక్ , రెడ్యా నాయక్, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వంగూర్ :** గ్రామాలలో మౌలిక సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గత సంవత్సరం నుండి గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో మౌలిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయాగ్రామా ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



## తరగతి గదిలోనే దేశభవిష్యత్తు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి:** విద్యార్థుల భవిష్యత్తు తరగతిగదులలోనే రూపుదిద్దుకుంటుందని కార్వంగగ్రామవాసి ఆసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కార్వంగ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చల్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్‌వేర్ సంస్థ బేగంపేట వ్యవస్థాపకులు రాజశేఖర్, ఆసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్ ఆధ్వర్యంలో పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు చక్కటి మోటివేషన్‌క్లాస్ ఇచ్చారు. రాజశేఖర్ తండ్రి ఈ పాఠశాలలో గతంలో సైన్స్‌టీచర్‌గా పనిచేశారు. రాజశేఖర్ కూడా తండ్రితోపాటు ఇక్కడే విద్యనభ్యసించారు. తాము చదువుకున్న పాఠశాలకు సేవచేయాలన్న లక్ష్యంతో విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పరీక్షప్యాడ్స్, పెన్నులు మొదలైన విద్యసామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. అన్ని వస్తువులను సమకూర్చి ఇచ్చిన రాజశేఖర్ తమచిన్ననాటి గుర్తులను నెమరువేసుకొని అందరూ విద్యలో చక్కగా రాణించి గ్రామానికి, దేశానికి మంచిపేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్స్, స్వీట్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, మురళిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పత్తికొండరాము, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



## బైపాస్‌రోడ్డు బాధితులకు నష్టపరిహారం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలకేంద్రంలో బైపాస్‌రోడ్డుద్వారా ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని చేస్తున్న రిలేదీక్షలు శనివారంనాటికి 5వరోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా సిపిఐజిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బైపాస్‌రోడ్డుద్వారా ఇండ్లు కోల్పోయిన బాధితులకు రూ.50లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించి 500గజాలస్థలంలో ఇంటినిర్మాణంచేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ అచ్చంపేట ఇంచార్జ్ పెర్ములగోపాల్, సిపిఐ కల్వకుర్తి ఇంచార్జ్ పులిజాల పరుషరాములు, సిపిఎం జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, బాల్‌రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరుషరాములు, సిపిఐ మండలనాయకులు మద్దినారాయణరెడ్డి, ఏసారపు అశోక్, బాలయ్య, లింగం, అంజయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.




## పురాతన కట్టడాల క్షేత్ర సందర్శనతోనే చరిత్రపై ఆసక్తి

**ప్రజాపక్షం/బిజినేపల్లి:** పురాతన కట్టబడాలను క్షేత్ర సందర్శన చేస్తేనే చరిత్రపై విద్యార్థి దశలోనే ఆసక్తి పెరుగుతుందని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని నంది వడ్డెమాన్లోని నందీశ్వరాలయం, శనీశ్వరాలయం, తీవ్ర సూర్తుల ఆలయం, లక్ష్మి చెన్నకేశవ ఆలయం వీరభద్రస్వామి ఆలయాలను శనివారం విద్యార్థులతో కలిసి క్షేత్ర సందర్శన చేసి కాకతీయుల చరిత్రను, ప్రిన్సిపాల్ వివరించారు. గోన బుద్దారెడ్డి, గోన గన్నారెడ్డిల గురించి తెలిపారు. శత్రువు రాజ్యాల దాడి నుంచి ప్రజలకు రాజ్యాన్ని కాపాడుకోవడానికి అప్పటి పాలకులైన రాజులు కోటి నిర్మాణాలు, రక్షణ వలయాలు ఏర్పాటును ప్రత్యక్షంగా చూపి చరిత్రపై విద్యార్థుల్లో, మక్కువ కల్పించారు. అనంతరం నందీశ్వరాలయం, శనీశ్వరాలయంలో, విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే బహుల తదియ శనివారం కావడంతో భక్తులు శనీశ్వర స్వామికి తిల తైల ఇతర పూజ సామాగ్రితో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ధర్మ, అధ్యాపక బృందం, ఆలయ చైర్మన్ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకర్, అర్చకులు గవ్వమఠం విశ్వనాథ్ శాస్త్రి, శాంతి కుమార్, ఉమా మహేశ్వర్ సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీప్రసన్నాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్‌:** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఆదివారం శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో విగ్రహప్రతిష్ట తోపాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్రనాయకులు కాయితి ఆశాదీప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు.


## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం



**ప్రజాపక్షం/ఊర్కొండ :** ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికిచెందినపంతులు శ్రీనివాసచారి కుమార్తె వివాహానికి జగినాలపల్లి మాజీసర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవిందు, శ్రీనివాస్‌యాదవ్, ప్రకాష్ రెడ్డి, రాజుయాదవ్, బ్రహ్మచారి, హన్మంత్‌రెడ్డి, శివానందయాదవ్, శివ, మహేష్, శ్రవణ్, రాజేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పెద్దమందడి:** పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో శనివారం ఊదరి హన్మం తు ఆకస్మికంగా మరణించారు. మణిగిల్ల ఎం.తిరుపతిరెడ్డి ద్వారా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంటే స్పందించి రూ. 5వేలు పంపిణీ చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని మనిగిల్ల కాంగ్రెస్ నాయ



కులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ఎంపీటీసీ కొండా నర్సింహారెడ్డి, మండ్ల రాములు, గొల్ల చెవ్వ రాములు, ముప్పారి సురేష్ , నర్సింహారెడ్డి, పెద్ది శివ, సాగర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , సిఎంఆర్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం /పెద్దమందడి :** పెద్దమందడి మండలం పరిధిలోని చిన్నమందడి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో లబ్ధిదారులకు చెక్కులను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

